# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల / అధికారుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

## ఆంధ్రప్రదేశ్

సర్క్యులర్ తేది 29-6-2010

# బిఎస్ఎన్ఎల్‌ను కాపాడేందుకు ఉద్యమించండి! ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

కామ్రేడ్స్,

బిఎస్ఎన్ఎల్‌కు మరియు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేనంత తీవ్రమైన ముప్పు ఏర్పడింది.

బిఎస్ఎన్ఎల్‌కు 2009-10 సంవత్సరంలో నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు ప్రభుత్వం ఇటీవల బిఎస్ఎన్ఎల్ నుండి రూ. 10178 కోట్లు 3జి స్పెక్ట్రమ్ పేరుతో, మరో రూ. 8313 కోట్లు బిడబ్ల్యుఏ (బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ ఏక్సెస్) స్పెక్ట్రమ్ ఛార్జి పేరుతో మొత్తం రూ. 18491 కోట్లు వసూలు చేసింది. బిఎస్ఎన్ఎల్ వద్ద 2008-09 బ్యాలెన్స్ షీటు ప్రకారం రూ. 38134 కోట్లు నగదు నిల్వలున్నాయి. ఈ నగదు నిల్వలలో ఇప్పుడు స్పెక్ట్రమ్ ఛార్జీల పేరుతో రూ. 18500 కోట్లు ప్రభుత్వం వసూలు చేసింది. 2009-10 సంవత్సరానికి నష్టం వస్తే దానిని కూడా ఈ నిల్వల నుండి భరించాలి. గతంలో బిఎస్ఎన్ఎల్‌కు 6.2 ఎంహెచ్‌జడ్ (మెగా హెర్ట్జ్)కు మించి కేటాయించిన 2జి స్పెక్ట్రమ్‌కు ఇప్పుడు ఛార్జి చెల్లించాలని టిఆర్ఏఐ అంటున్నది. ఇది కూడా చెల్లిస్తే మొబైల్ సర్వీసుల విస్తరణకు అవసరమైన జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంటు కొనుగోలుకు డబ్బులు లేక బ్యాంకుల నుండి అప్పు తెచ్చుకోవాల్సిన పరిస్థితి బిఎస్ఎన్ఎల్‌కు ఏర్పడుతుంది.

ప్రభుత్వం మరియు మేనేజిమెంటు కుట్ర చేసి జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంటు సమయానికి అందుబాటులో లేకుండా చేసినందున మొబైల్ సర్వీసుల విస్తరణలో బిఎస్ఎన్ఎల్ వెనకబడింది. ఏప్రిల్ 20న జరిగిన చర్చలలో ఒక కోటి లైన్ల జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంటు సమకూర్చుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అందుకు భిన్నంగా 55 లక్షల లైన్ల ఎక్విప్‌మెంటు మాత్రమే కొనాలని నిర్ణయించింది. దీనివలన ఎక్విప్‌మెంటు కొరత మరింత తీవ్రమవుతుంది. దీనికితోడు ల్యాండ్ లైన్ల సంఖ్య భారీగా తగ్గుతున్నది. దీని ఫలితంగా బిఎస్ఎన్ఎల్ ఆదాయం, లాభం, మార్కెట్లో వాటా విపరీతంగా పడిపోయింది. ఈ క్రింది పట్టికను పరిశీలిస్తే, పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో అర్థమవుతుంది.

| సంవత్సరం | ఆదాయం (రూ. కోట్లు) | లాభం (రూ. కోట్లు) | మార్చి 31 నాటికి మార్కెట్‌లో వాటా |
|---|---|---|---|
| 2006-07 | 39,715.11 | 7805.87 | 31.29% |
| 2007-08 | 38046.83 | 3009.39 | 24.07% |
| 2008-09 | 35811.92 | 574.85 | 18.97% |
| 2009-10 | అధికారికంగా తెలియదు | అధికారికంగా తెలియదు | 15.66% |

ఈ పరిస్థితిలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల సంఘాల జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ 18.6.2010న డిఓటి సెక్రటరీ శ్రీ పి.జె. థామస్‌ను, 21.6.2010న బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు కమిటీ సభ్యులందరిని కలిసి చర్చించింది. 23.6.2010న కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ ఎ. రాజాను కోయంబత్తూరులో కలిసి చర్చించింది. 3జి మరియు బిడ్ల్యుఏ స్పెక్ట్రమ్ ఛార్జీల పేరుతో వసూలు చేసిన రూ. 18491 కోట్లు బిఎస్ఎన్ఎల్‌కు వాపసు ఇవ్వాలని, ఇచ్చిన హామీ ప్రకారం 1 కోటి లైన్లు జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంటు వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేసింది.

21.6.2010న జరిగిన జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం, బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు చేస్తున్న ప్రయత్నాలను మరింత ఉధృతంగా కొనసాగించాలని నిర్ణయించింది. మల్టీ నేషనల్ టెలికం కంపెనీలు, ప్రైవేటు టెలికం కంపెనీలు, ప్రభుత్వం అన్నీ కలిసి బిఎస్ఎన్ఎల్‌ను ధ్వంసం చేయాలని, ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నాయి. ఈ పరిస్థితిలో బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై మాత్రమే ఉన్నది. ప్రజల మద్దతుతో ఈ కర్తవ్యాన్ని నిర్వహించాలి. నిరంతర పోరాటం నిర్వహించాలి. ఈ క్రమంలో భాగంగా 21.6.2010న జరిగిన జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ ఈ క్రింది కార్యక్రమాలకు పిలుపునిచ్చింది.

## 1) పోస్ట్‌కార్డ్ క్యాంపెయిన్

ఈ క్రింది విధంగా, ప్రతి ఉద్యోగి/అధికారి ఇంగ్లీషులో ప్రధానమంత్రికి పోస్టుకార్డుపై వ్రాసి పంపాలి.

To
Dr. Manmohan Singhji,
Prime Minister of India,
New Delhi - 110 001

Respected Sir,

Kindly ensure financial viability of BSNL by reimbursing 3G and BWA Spectrum Charge of Rs. 18,500 crores paid by BSNL to enable it to implement Socio-Economic commitment of the Central Government.

Yours Faithfully

Signature : Place:
Name : Date :
Designation :
Office :

అన్ని యూనియన్ల జిల్లా/బ్రాంచి కార్యదర్శులు ప్రతి ఉద్యోగి / అధికారిని కలిసి ప్రతి ఒక్కరూ పైన తెలిపిన విధంగా **5.7.2010**లోగా ప్రధానమంత్రికి పోస్టుకార్డు పంపేలా చూడాలి. ఇందుకోసం ప్రతి ఒక్కరిని కలవాలి (పోస్టుకార్డు పై పైన తెలిపిన విషయాన్ని ఇంగ్లీషులో రాయాలి. ముద్రించకూడదు. స్టాంపు వేయకూడదు).

## 2) మంత్రులను కలిసి చర్చించాలి

ఈ నిర్ణయం ప్రకారం **23.6.2010**న కమ్యూనికేషన్స్ మంత్రిని కలిసి జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ చర్చించింది. త్వరలో ఆర్థికమంత్రిని, ప్రధానమంత్రిని కలిసి చర్చిస్తుంది.

## 3) సదస్సులు

బిఎస్ఎన్ఎల్ పరిరక్షణ కోసం ఢిల్లీలో **21.7.2010**న జాతీయస్థాయిలో సదస్సును నిర్వహించాలని జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ నిర్ణయించింది. కేంద్ర కార్మిక సంఘాల నాయకులను, పార్లమెంటు సభ్యులను ఆహ్వానించాలని నిర్ణయించింది. ఇదే విధంగా రాష్ట్రస్థాయి సదస్సులను జరపాలని నిర్ణయించింది. ఈ పిలుపు ననుసరించి ఆంధ్రప్రదేశ్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో **7.7.2010**న హైదరాబాద్‌లో ఆస్మాన్ మహల్ ఆడిటోరియంలో సదస్సు జరుగుతుంది. కా॥ నంబూదిరి, కా॥ అభిమన్యు, కా॥ ప్రహ్లాద్ రాయ్, కా॥ జి.ఎల్. జోగి తదితర ఆలిండియా నాయకులు హాజరవుతారు. ఈ సదస్సుకు హైదరాబాద్ మరియు దగ్గరి జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరు కావాలి.

**4.** పార్లమెంటు సభ్యులను, ఎం.ఎల్.ఎ.లను, వివిధ రాజకీయ పార్టీల నాయకులను, ట్రేడ్ యూనియన్ల నాయకులను కలిసి బిఎస్ఎన్ఎల్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు వారి మద్దతు కోరాలి.

అన్ని జిల్లాలలో ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించి, పోస్టుకార్డు క్యాంపెయిన్‌ను వెంటనే ప్రారంభించాలని సర్కిల్ కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. **7.7.2010**న హైదరాబాద్‌లో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నది.

ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీల నాయకులను, ట్రేడ్ యూనియన్ల నాయకులను కలిసి మద్దతు కోరే కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయాలని కోరుతున్నది.

మన బిఎస్ఎన్ఎల్‌ను, మన భవిష్యత్తును కాపాడుకోవాల్సింది మనమే. ఇందుకు ఉద్యమించుదాం. పై కర్తవ్యాలను జయప్రదం చేద్దాం.

*అభినందనలతో...*

**జె. సంపత్‌రావు**
కన్వీనర్, జెఎసి & సర్కిల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్ఇయు

**పి. పద్మనాభరావు**
సర్కిల్ సెక్రటరీ, ఎస్ఎన్ఇఏ (ఐ)

**జె. సాయిబాబా**
సర్కిల్ సెక్రటరీ, ఎఐబిఎస్ఎన్ఎల్ఇఏ

**ఎస్. రాంబాబు**
సర్కిల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్‌డబ్లుఆర్‌యు